APTEL /26/A1193

నేటి

# శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 179 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 బుధవారం 19 ఆగస్టు 2026 వెల : 05/-

## మున్సిపాలిటీల్లో బీసీలకు

# 34 శాతం రిజర్వేషన్



అమరావతి, ఆగష్టు 18 : బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని చెప్పారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించడం కేవలం ఎన్నికల హామీ కాదని, అది తమ రాజకీయ సిద్ధాంతంలో భాగమని చంద్రబాబు స్పష్టం చేశారు. హామీలు ఇవ్వడంతోనే ఆగిపోకుండా వాటిని అమలు చేసి చూపిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్ల విషయంలో చేసిన అన్యాయన్ని సరిచేయడానికి ప్రత్యేక క్యాబినెట్ పెట్టి నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చెప్పారు. 2024 ఎన్నికల్లో ఈ స్థాయి గెలుపుకు కారణం బిసిల వల్లేనని చెప్పుకొచ్చారు. 94శాతం స్ట్రయిక్ రేట్ 57శాతం ఓట్లు వచ్చాయంటే అది బిసిల వల్ల, నాయకత్వంపై ఉన్న నమ్మకం వల్ల మాత్రమేనని పేర్కొన్నారు. బిసిలకు న్యాయం చేయాలని తాను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు ఎన్నికలకు ముందే నిర్ణయం తీసుకున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తామని చెప్పారు. ఈ రెండు అంశాలకు సంబంధించిన నిబంధనలు చట్టాల్లో ఉన్నాయని వివరించారు. అర్బన్ లోకల్ బాడీల్లో

2 లో



2లో

## పీఎం కేర్స్ ఫండ్‌కు రికార్డు స్థాయి

# నిధులు

### రూ.8,452 కోట్లకు చేరిన కార్పస్!

- ఇప్పటివరకూ ఇదే అత్యధిక కార్పస్
- పొదుపు ఖాతాల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లకు నిధుల మళ్లింపు
- పెట్టుబడుల వ్యూహం మార్పుతో పెరిగిన రాబడి
- కొవిడ్ బాధితుల పిల్లల కోసం కొనసాగుతున్న ఖర్చులు

## దేవాలయ ఉద్యోగాల్లో రాయలసీమకు

# అన్యాయం జరగలేదు

- రాయలసీమలోని ప్రధాన దేవాలయాల్లో 172 నియామకాలు చేపట్టామన్న ఆనం
- ఉద్యోగాల నియామక ప్రక్రియలో జోనల్ విధానం లేదని స్పష్టీకరణ
- ఖాళీలన్నీ నిబంధనల ప్రకారమే భర్తీ చేస్తున్నామని వెల్లడి



ఆగష్టు 18 : రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో అర్చకులు, వేద పండితుల నియామకాల్లో రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతోందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల భర్తీ చేసిన మొత్తం 344 పోస్టుల్లో ఏకంగా 172

2 లో

## గత ప్రభుత్వ హయాంలో బీసీలకు అన్యాయం..

### టీడీపీనే అండగా

# నిలిచింది

అమరావతి, ఆగష్టు 18 : బీసీలకు తెలుగుదేశం పార్టీ హయాంలోనే న్యాయం జరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈరోజు (మంగళవారం) ఏపీ అసెంబ్లీలో బీసీ సాధికారత రిజర్వేషన్లపై మంత్రి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పార్టీ పెట్టాక బలహీనవర్గాలను అసెంబ్లీకి పంపారని స్థానిక సంస్థలలో 20 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని తెలిపారు. 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 34 శాతం రిజర్వేషన్లను కల్పించారని గుర్తుచేశారు.



2 లో

## హరీశ్‌రావు కాదు..

# అబద్దాల రావు..

- మంత్రి పొంగులేటి సెటైర్లు

హైదరాబాద్, ఆగష్టు 18 : మాజీ మంత్రి హరీశ్‌రావుపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. హరీశ్‌రావు కాదు ఆయన అబద్దాల రావు అని ఎద్దేవా చేశారు. 22ఏ లో ఆయన కొండను తవ్వి ఎలుకను పట్టారని..



దాన్ని గొప్పగా చెప్పుకుంటున్నారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు (మంగళవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గతంలో సాఫ్ట్ కాపీ అప్‌లోడ్ చేయకపోవడం వల్ల తప్పు జరిగిందని తామే గుర్తించామని పేర్కొన్నారు.

2 లో

## పెట్టుబడుల్లో ఏపీ దూకుడు..

# దేశంలోనే 2వ స్థానం

### చంద్రబాబు విజన్ వల్లేనన్న మంత్రి లోకేశ్

- నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీకి దేశంలో 2వ స్థానం
- కేవలం 24 నెలల్లోనే 9వ స్థానం నుంచి రెండో ర్యాంకుకు చేరిన రాష్ట్రం
- సీఎం చంద్రబాబు నాయకత్వమే కారణమన్న మంత్రి లోకేశ్
- స్పష్టమైన విజన్, పారదర్శక పాలనే విజయానికి మూలమని వెల్లడి
- ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి ఇప్పుడు ఏపీపై ఉందని వ్యాఖ్య

మిగతా 2లో...





## సీఎం విజయ్ కార్యాలయం మార్పుపై

# దుమారం..

### టెండర్లలో అవినీతి జరిగిందంటూ ప్రతిపక్షాల మండిపాటు

- సీఎం విజయ్ కార్యాలయం ఫోర్ట్ సెయింట్ జార్జ్ నుంచి నమక్కల్ కవిజ్ఞర్ మాళిగైకి మార్పు

మిగతా 2వ పేజీలో..

## డీఎస్సీపై చర్చకు

# ఆహ్వానిస్తే..

### తప్పించుకు తిరుగుతున్న జగన్

కర్నూలు, ఆగష్టు 18 : అసెంబ్లీలో డీఎస్సీ-2025పై చర్చకు రావాలని మంత్రి నారా లోకేశ్ ఆహ్వానిస్తే.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పించుకుని తిరుగుతున్నారని కేంద్ర పౌర



విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన నాయుడు ఎద్దేవా చేశారు. మంత్రి లోకేశ్ సవాల్ స్వీకరించి.. అసెంబ్లీలో చర్చకు రావాలని వైఎస్ జగన్‌కు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కర్నూలు సమీపంలో ఓర్వకల్లులో కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు మాట్లాడుతూ.. మెగా డీఎస్సీపై అసెంబ్లీలో చర్చకు లోకేశ్ సిద్ధంగా ఉన్నారని

2 లో

# సీఎం విజయ్ కార్యాలయం మార్పుపై దుమారం.. టెండర్లలో అవినీతి జరిగిందంటూ ప్రతిపక్షాల మండిపాటు

ఆగష్టు 18 : తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన కార్యాలయాన్ని ఫోర్ట్ సెయింట్ జార్జ్ నుంచి నమక్కల్ కవిజ్ఞర్ మాళిగైకి మార్చాలని తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలో తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. సీఎం సిబ్బందికి సౌకర్యవంతమైన పని వాతావరణం కల్పించేందుకు ఈ మార్పు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించగా... కొత్త ఆఫీసు పనుల కోసం కేటాయించిన రూ. 5.5 కోట్ల టెండర్ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ బీజేపీ, డీఎంకేలు ధ్వజమెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై బీజేపీ నాయకుడు కేశవన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొత్త ఆఫీస్ పనులు ఇప్పటికే ప్రారంభమైన నెల తర్వాత, ఎలాంటి ఆన్‌లైన్ విధానం అనుసరించకుండా రూ. 5.5 కోట్ల టెండర్‌ను విడుదల చేశారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వచ్చి కేవలం 100 రోజులు కూడా కాకముందే పాలనలో పారదర్శకత లోపించిందని, నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు కేటాయించడంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మరోవైపు, డీఎంకే ఎమ్మెల్యే ఈవీ వేలు స్పందిస్తూ.. సీఎం తన కార్యాలయాన్ని మార్చుకోవడం ఆయన వ్యక్తిగత విషయమని, అయితే ప్రజాధనంతో ముడిపడి ఉన్న టెండర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న వార్తలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. అయితే, ఈ అవినీతి ఆరోపణలను ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జున మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రితో పనిచేస్తున్న అధికారులకు, సిబ్బందికి కేవలం 100 చదరపు అడుగుల స్థలం కూడా లేదని, వారికి మెరుగైన పని వాతావరణం కల్పించేందుకే ఈ తాత్కాలిక మార్పు చేపట్టామని వివరించారు. ఈ పనులకు సంబంధించి టెండర్లలో ఎలాంటి అక్రమాలు జరగలేదని ఆయన తేల్చిచెప్పారు.

# డీఎస్సీపై చర్చకు ఆహ్వానిస్తే.. తప్పించుకు తిరుగుతున్న జగన్

తెలిపారు. అసెంబ్లీకి వస్తే తన కుట్ర బయట పడుతోందనే భయంతో వైఎస్ జగన్.. చర్చకు రావడం లేదన్నారు. కూటమిపై దుష్ప్రచారం చేసి.. తన ఉనికిని కాపాడుకోవాలని వైఎస్ జగన్ చూస్తున్నారని విమర్శించారు. టీచర్లను లిక్కర్ షాపుల వద్ద నిలబెట్టిన వ్యక్తి వైఎస్ జగన్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టీచర్లను చూస్తే వైఎస్ జగన్‌కి కోపం, కక్ష అని చెప్పారు. మెగా డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు లేకుండా.. పూర్తి పారదర్శకంగా వేలాది టీచర్ల పోస్టులుభర్తీ చేశామని కేంద్ర మంత్రి వివరించారు.ఏ ప్రభుత్వం చేయని టీచర్ ఉద్యోగాలుతాము భర్తీ చేశామని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకురావడానికి మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రెండేళ్లలోనే ఏపీలో ఊహించని అభివృద్ధి జరిగిందని రామ్మోహన నాయుడు తెలిపారు. కర్నూలు సమీపంలోని ఓర్వకల్లు మండలం పాలకొలను వద్ద ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీలో వివిధ డ్రోన్ సంస్థలకు చెందిన సీఈవోలతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ సిటీకి దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రానుందని అన్నారు. అన్ని రంగాల్లో ఇప్పుడు డ్రోన్‌ల వినియోగం పెరిగిందని పేర్కొన్నారు. దేశంలో 6 లక్షల డ్రోన్‌ల అవసరం ఉండగా.. ప్రస్తుతం 40 వేల డ్రోన్లు మాత్రమే ఉన్నాయని వివరించారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ చూసి.. డ్రోన్ కంపెనీలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఓర్వకల్లులో 600 ఎకరాల్లో డ్రోన్ సిటీ ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఈ సిటీలో డ్రోన్ల తయారీ, ప్రొడక్షన్, శిక్షణ అన్ని ఉంటాయని వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసే సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు ఉంటాయని అన్నారు. డ్రోన్ శక్తిని వాటి పనితీరును ప్రధాని మోదీ గుర్తించారని చెప్పారు. మన టెక్నాలజీని ఉపయోగించి మనమే డ్రోన్ తయారు చేసి.. విదేశాలకు ఎగుమతి చేయాలని ప్రధాని మోదీ సంకల్పించారని గుర్తు చేశారు. విదేశాల నుంచి డ్రోన్ల దిగుమతిని కేంద్రం నిషేధించిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఈ డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భారతదేశంలోనే తొలి అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వివిధ డ్రోన్ కంపెనీలతో సమీక్ష నిర్వహించి వారి అభిప్రాయాలు తెలుసుకోంటామని తెలిపారు. 150 కంపెనీలకు చెందిన డ్రోన్ సంస్థల ప్రతినిధులతో ఈ కార్యక్రమం నిర్వహిచడం పట్ల కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

# మున్సిపాలిటీల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్

మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకునే విధానం ఉంటుందని చంద్రబాబు వెల్లడించారు. రాబోయే రోజుల్లో 28 జిల్లా పరిషత్‌లు ఏర్పడే అవకాశం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లను కాపాడటంలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు అండగా ఉంటుందనే విషయాన్ని ఈ నిర్ణయం మరోసారి నిరూపించిందన్నారు.

టీడీపీ ఆవిర్భావానికి ముందు రాజకీయాల్లో ఫ్యూడలిజం ఉండేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలనే ఆలోచనతో ముందుకెళ్లారని తెలిపారు. ఎర్రం నాయుడు, కేఈ కృష్ణమూర్తి, అయ్యన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు, తెలంగాణలో దేవేందర్ గౌడ్ వంటి నాయకులను రాజకీయంగా ముందుకు తీసుకురావడంలో ఎన్టీఆర్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు పేర్కొన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చామని చంద్రబాబు గుర్తుచేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత బీసీలకు అన్యాయం జరిగిందని అన్నారు. అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ఎంఎస్ 176ను హైకోర్టులో సవాలు చేయగా.. న్యాయస్థానం దానిని కొట్టివేసిందని, అయితే ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించలేదని చంద్రబాబు విమర్శించారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 24.5 శాతానికి తగ్గించారని వ్యాఖ్యానించారు. బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వడంలో టీడీపీకి ముందు, టీడీపీ తర్వాత అనే చర్చ జరగాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు. బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# పీఎం కేర్స్ ఫండ్‌కు రికార్డు స్థాయి నిధులు.. రూ.8,452 కోట్లకు చేరిన కార్పస్!

ఆగష్టు18:పీఎం కేర్స్ ఫండ్ నిధులు సరికొత్త గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. 2024-25ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ఈ నిధి మొత్తం విలువ రూ. 8,452.07 కోట్లకు వృద్ధి చెందింది. పెట్టుబడి వ్యూహా ల్లో తీసుకొచ్చిన మార్పుల కారణంగానే ఈ స్థాయిలో వృద్ధి నమోదైందని తాజా ఆడిట్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ప్రారం భంలో రూ. 7,173.03 కోట్లుగా ఉన్న నిధులు, ఏడాది ముగిసే సమయా నికి గణనీయంగా పెరిగాయి. గతంలో నిధులన్నీ అధికంగా సేవింగ్స్ ఖాతాల్లోనే ఉండగా, ఇప్పుడు మెరుగైన రాబడి కోసం వాటిని ఫిక్స్‌డ్ డిపా జిట్లకు మళ్లించారు. ప్రస్తుతం మొత్తం నిధుల్లో రూ. 6,641 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉండగా, కేవలం రూ. 605.41 కోట్లు మాత్రమే సేవింగ్స్ ఖాతాల్లో ఉన్నాయి. అంటే పీఎం కేర్స్ మొత్తం నిధుల్లో దాదాపు 92.8 శాతం ఎఫ్‌డీలలోనే ఉన్నాయి. గడిచిన ఏడాదిలో ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా రూ. 469.38 కోట్ల వడ్డీ లభించగా, సేవింగ్స్ ఖాతాల ద్వారా కేవలం రూ. 5.77 కోట్లు మాత్రమే సమకూరింది. వీటితో పాటు స్వదేశీ విరాళాల రూపంలో రూ. 479.04 కోట్లు, విదేశీ విరాళాల రూపంలో రూ. 92.83 లక్షలు అందాయి. వివిధ ఏజెన్సీల నుంచి మరో రూ. 324.66 కోట్ల రిఫండ్‌లు కూడా ఈ ఖాతాలో చేరాయి. కొవిడ్-19 మహమ్మారి విజృంభించిన తరుణంలో, 2020 మార్చి 27న పీఎం కేర్స్ ఫండ్‌ను ఒక పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్‌గా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విపత్కర పరిస్థితుల్లో తక్షణ ఆర్థిక భరోసా కల్పించడమే ఈ నిధి ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం ఈ ఫండ్ ద్వారా కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేయూతనిచ్చే 'పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్' పథకం కింద వ్యయం చేస్తున్నారు.

# గత ప్రభుత్వ హయాంలో బీసీలకు అన్యాయం.. టీడీపీనే అండగా నిలిచింది

గతంలో ఉన్న చట్టంలో మార్పు చేయాలంటే .. సవరణ చేయాలన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక బలహీనవర్గాలపై దాడులు చేశారని, దమనకాండ చేశారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచి టీడీపీకి అండగా ఉన్న వర్గంబీసీలు అనిఅన్నారు. అందుకే బీసీలపై వైసీపీ కక్ష కట్టిందని విమర్శించారు. బలహీన వర్గాలకు అండగా ఉంటామని చెప్పి రిజర్వేషన్లను పెంచారని, అయితే చట్టాన్ని మార్పు చేయాల్సి ఉండగా అలా చేయకుండా కొత్త జీవో ఇచ్చారని గత ప్రభుత్వంపై మంత్రి మండిపడ్డారు. ఆ రిజర్వేషన్లు వద్దు అని చెప్పి వైసీపీ సానుభూతిపరుడితోనే కోర్టులో కేసులు పెట్టించారన్నారు. కోర్టులో ఎదురుదెబ్బ తగిలితే సుప్రీంకోర్టుకు వెళ్లలేదని... తద్వారా బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు. నేడు కేబినెట్ సమావేశాన్ని ప్రత్యేకంగా పెట్టి స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్ల కల్పనపై చర్చించి నిర్ణయం తీసుకున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీనవర్గాలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# హరీశ్‌రావు కాదు.. అబద్దాల రావు.. మంత్రి పొంగులేటి సెటైర్లు

హరీశ్‌రావు ఎత్తు పెరగడం కాదని.. విమర్శలు చేసే ముందు బుర్ర కూడా ఉపయోగించాలని మంత్రి వ్యగ్యంగా మాట్లాడారు. ఎవరికీ అన్యాయం జరగనివబోమని అన్నారు. ప్రభుత్వ భూములు కాకపోతే కచ్చితంగా వాటిని 22ఏ నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో మాదిరిగా తాము బుకాయించడం లేదని చెప్పారు. కేంద్రం, ఎన్నికల సంఘం, బీఆర్ఎస్ కలిసి ఓట్లను తొలగించే కుట్రను చేస్తున్నాయని.. వారి పప్పులు ఉడకనివ్వబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# అసెంబ్లీలో మునేరు ఆయకట్టుకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరి. శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




జగ్గయ్యపేట: ఆగష్టు 18 : జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం పరిధిలోని పోలంపల్లి ప్రాజెక్టు గత ప్రభుత్వ కాలంలో చేసిన తప్పిదాల వలన సరైన డిజైన్ లేకుండా నిర్మించబడిందని, దాని ఫలితంగా ఆ ప్రాజెక్టు కింద ఉన్న 26 గ్రామాల రైతులకు సాగునీరు సక్రమంగా అందక ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు పడుతున్న ఈ కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ ప్రాజెక్టు డిజైన్‌ను సమూలంగా మార్పు చేసి, సంబంధిత అన్ని శాఖల ద్వారా అవసరమైన సాంకేతిక అనుమతులను పొందడం జరిగిందని, ప్రస్తుతం నిధులు విడుదల చేయడం ఒక్కటే మిగిలి ఉందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వివరించారు. ఇటీవల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ద్వారా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు జిల్లాలోని అందరి శాసన సభ్యులతో సమావేశమై, ఆయా నియోజకవర్గాల్లోని ఫైనాన్స్, నాన్-ఫైనాన్స్ సమస్యలపై సమగ్రంగా చర్చించి, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను గుర్తించాలని కోరిన సందర్భంగా, పోలంపల్లి ప్రాజెక్టు జగ్గయ్యపేట నియోజకవర్గంలోని రైతులకు అత్యంత కీలకమైనదని, దీనికి తక్షణమే నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని శాసన సభ్యులు స్పష్టం చేశారు. రైతుల దీర్ఘకాలిక సమస్యను దృష్టిలో ఉంచుకుని, పోలంపల్లి ప్రాజెక్టుకు తక్షణమే నిధులు కేటాయించి, ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అసెంబ్లీ సభ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడ్ని మరోసారి కోరారు.

# దలవాయి రమాదేవి కి టిడిపిలో పెద్దపీట

**- గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన రమాదేవి**

**- సామాన్య కార్యకర్త నుంచి పార్టీలో వివిధ హోదాలలో పనిచేసిన వైనం**



అనంత పురం బ్యూరో ఆగస్టు 18 నేటి శుభోదయ : అనంతపురం నగరానికి చెందిన దలవాయీ రమాదేవికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి దక్కింది . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రమాదేవికి ఎమ్మెల్సీ కేటాయించాలని గవర్నర్కు ప్రతిపాదనలు పంపారు. ఈ నేపథ్యంలో రమాదేవి కు ఎమ్మెల్సీ పదవిని కన్ఫామ్ చేయడం జరిగింది. గత వారం రోజుల నుండి వడ్డెర కులస్తులకు ఎమ్మెల్సీ ఇవ్వాలని గట్టిగా ప్రయత్నించారు. అనంతపురం జిల్లా నుంచి వడ్డెర్ల దేవల మురళి, వడ్డే వెంకట్, తోపాటు పదిమంది దాకా పోటీలో ఉన్నారు.ఈ నేపథ్యంలో దాల్వాయి వెంకటనారాయణ , ఆయన సతీమణి రమాదేవి ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో రమాదేవికి ఎమ్మెల్సీ పదవి వరించింది. సామాన్య కార్యకర్త నుంచి రమాదేవి పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఉన్నారు. అనంతపురం పార్లమెంట్ నుంచి అంగన్వాడి అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో బిసి, ఎస్సీ ఎస్టి లకు పెద్దపీట వేస్తోంది. బీసీ అంటే బ్యాక్వర్డ్ క్యాస్ట్ కాదని బ్యాక్ బోనని నిరూపిస్తోంది. రమాదేవి భర్త వెంకట నారాయణ పార్టీలో వివిధ హోదాలలో పని చేశారు. 2021 సంవత్సరంలో దలవాయి వెంకటనారాయణ 47 డివిజన్ నుంచి కార్పోరేటర్ గా పోటీ చేశారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయారు. 2022 సంవత్సరంలో వెంకటనారాయణ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉంటూ యాక్టివ్గా పార్టీకి పనిచేయడంతో టిడిపి గుర్తించి రమాదేవికి అవకాశం కల్పించారు. సిన్సియర్గా పనిచేస్తున్న వెంకటనారాయణకు టిడిపి మంచి గుర్తింపు ఇస్తున్నారు. రమాదేవి పార్టీ కోసం సిన్సియర్గా పనిచేస్తోంది. అనంతపురం నగరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. రమాదేవి పార్టీ ఆర్గనైజర్ గా ఉంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి కుటుంబం ఎంతో చక్కగా పనిచేస్తుండటంతో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని తెలుస్తోంది. వెంకటనారాయణ ఎన్నో ఉద్యమాలలో పాల్గొనడంతో భర్తను అనుసరించి ఆయన చేస్తున్న పనులకు ఇన్స్పైర్ అయ్యి ఆమె కూడా ఆయన నడిచిన బాటలో వెళ్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ ముందుకు వెళ్తున్నారు. అనంతపురం నగరంలో పేదలకు ఇంటి పట్టాలు లేకపోవడంతో అధికారులతో మాట్లాడి ఆమె ఇంటి పట్టాలు ఇప్పించినట్లు తెలుస్తోంది.

# పెట్టుబడుల్లో ఏపీ దూకుడు.. దేశంలోనే 2వ స్థానం

ఆగష్టు 18 : నూతన పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండో స్థానానికి చేరుకుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కేవలం 24 నెలల వ్యవధిలోనే రాష్ట్రం 9వ స్థానం నుంచి 2వ స్థానానికి ఎగబాకిందని ఆయన వెల్లడించారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, పారదర్శక పాలన, వ్యాపార నిర్వహణలో వేగం (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) వంటి అంశాలే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి మూలస్తంభాలుగా నిలుస్తున్నాయి" అని వివరించారు. రాష్ట్రం వేగంగా పారిశ్రామిక శక్తిగా ఎదుగుతుండటం గర్వకారణమని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సానుకూల వాతావరణంతో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫలితాలను అందిస్తుండటంతో, ఇప్పుడు ప్రపంచం చూపు ఏపీ వైపు ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

# దేవాలయ ఉద్యోగాల్లో రాయలసీమకు అన్యాయం జరగలేదు

పోస్టులను రాయలసీమ ప్రాంతంలోని ప్రధాన దేవాలయాల్లోనే నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. శాసనసభలో దేవాలయాల్లో పోస్టుల భర్తీకి సంబంధించి సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి వివరంగా సమాధానమిచ్చారు. ఈ ఉద్యోగాల నియామక ప్రక్రియలో ఎలాంటి జోనల్ విధానం అమల్లో లేదని స్పష్టం చేశారు. శ్రీశైలం, మహానంది, శ్రీకాళహస్తి, కాణిపాకం వంటి సీమలోని ప్రముఖ క్షేత్రాల్లో ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తున్నామని తెలిపారు. ప్రాంతంతో సంబంధం లేకుండా కేవలం వేద, ఆగమ పరిజ్ఞానం, అర్హత, ప్రతిభకే ప్రాధాన్యత ఇచ్చామని మంత్రి వివరించారు. ఎంపిక విధానం అత్యంత పారదర్శకంగా జరగాలనే ఉద్దేశంతో ఇంటర్వ్యూలన్నింటినీ వీడియో రికార్డింగ్ చేయించామని పేర్కొన్నారు. రాయలసీమ జోన్-4 పరిధిలో ఇంకా ఖాళీగా ఉన్న 147 పోస్టులను కూడా త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన వెల్లడించారు.

# శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో ఇష్టదైవ నామ లేఖనం

**- రాస్తే చేతిరాత, తలిస్తే నుదిటిరాత మార్చే దివ్యనామం - గోవిందా గోవిందా**





ఒంగోలు, నేటి శుభోదయ : తల్లిదండ్రులు వృత్తి, వ్యాపారాల్లో తీరిక లేకపోవడంతో పిల్లలు అల్లరి చేస్తున్నారనే కారణంతో వారికి మొబైల్ ఫోన్లను అలవాటు చేయడం వల్ల పిల్లల్లో దేశభక్తి, దైవభక్తి తగ్గుతున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ సభ్యులు కనమర్లపూడి బాల కోటేశ్వరరావు అన్నారు. పెద్దలు చెప్పే మాటలను ప్రశ్నించడం, వారిని ఎదిరించే ధోరణి వంటి లక్షణాలు సమాజంలో పెరుగుతున్న నేపథ్యంలో పిల్లల్లో క్రమశిక్షణ, భక్తి భావాలను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. టీనేజ్‌లోపు పిల్లలతో తమ ఇష్టదైవ నామాన్ని కోటి సార్లు రాయించే సంకల్పంతో 'ఇష్టదైవ నామ కోటి' పత్రాలను ప్రత్యేకంగా ముద్రించి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. తల్లిదండ్రులు, అమ్మమ్మలు, తాతయ్యలు ప్రతిరోజూ కనీసం అరగంట సమయం పిల్లలతో కలిసి దైవనామాన్ని రాయించాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా పిల్లల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ పెరగడంతో పాటు చేతిరాత మెరుగుపడుతుందని, భక్తితో దైవనామాన్ని తలచుకోవడం వల్ల జీవితంలో సానుకూల మార్పులు కలుగుతాయని పేర్కొన్నారు.

ఇష్టదైవ నామ కోటి పత్రాలను పొందేందుకు, పూర్తి చేసిన పత్రాలను తిరిగి అందజేయడానికి ఒంగోలులోని రంగుతోటలో ఉన్న శేష సాయి జెంట్స్ క్లాత్ షోరూమ్ను సందర్శించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9290745600 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఇష్టదైవ నామ కోటి పత్రాల ఆవిష్కరణ ఈ దైవనామ కోటి పత్రాలతో పాటు గోడపత్రికలను మంగళవారం గాంధీ రోడ్డులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో భక్తుల సమక్షంలో శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాత రామకృష్ణ, పువ్వాడ విజయ్‌కృష్ణ, గార్లపాటి బ్రహ్మానందం తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. "రాస్తే చేతిరాత... తలిస్తే నుదిటిరాత... దివ్యనామం గోవిందా గోవిందా" అనే సందేశంతో పిల్లలను దైవనామ లేఖనంలో భాగస్వాములను చేసి, వారిలో భక్తి, క్రమశిక్షణ, ఏకాగ్రతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు

**- కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు అందించండి - రైతులు సాగు చేసిన పంటలను కాపాడండి**

**- జల వనరుల శాఖ ఎస్.ఈ కార్యాలయం ముందు ధర్నా**






ఏలూరు, నేటి శుభోదయ : కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు అందించి, రైతులు సాగు చేసిన పంటలను కాపాడాలని, వరి పంట సాగుకు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరులోని జలవనురుల శాఖ ఎస్.ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఉప పర్యవేక్షక ఇంజనీర్ పి.ధనుంజయులుకు వినతి పత్రం అందజేశారు. సాగునీరు అందించాలంటూ రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలోని పెదపాడు,ఏలూరు,దెందులూరు మండలాల కృష్ణా డెల్టా ఆయకట్టుకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉందన్నారు.పోణంగి పుంత కాలువ ద్వారా ఏలూరు రూరల్ మండలంలోని 10వేల ఎకరాల కృష్ణా డెల్టా ఆయకట్టుకు గోదావరి ప్రధాన కాలువ నుండి సాగునీరు అందించాలని కోరారు పెట్టి నీరు తోడి కృష్ణా డెల్టాకు గతంలో వలే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతులు వేసిన నారుమళ్ళు ఎండిపోతున్నాయని, వరి నాట్లు వేసుకునే అవకాశం లేక మరో పంట వేసే పరిస్థితి లేక అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పటికైనా కృష్ణా డెల్టా ఆయకట్టుకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్మన సాంబశివరావు, తలారి జయరాజు పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# "ఆర్ సి డి ఎస్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థినికి ఆర్థిక సహాయం మరియు ల్యాప్టాప్ అందజేత"



పెంటపాడు ఆగస్టు 18 (నేటి- శుభోదయ) : రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కర్రి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో, నల్లిమిల్లి విజయానంద రెడ్డి,కర్రి సురేష్ రెడ్డి ల పర్యవేక్షణలో పెనుమంట్ర మండలం నత్తా రామేశ్వరం గ్రామానికి చెందిన తాడి నాగ ఉమామహేశ్వరి అత్తిలి మండలంలో ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ సెకండియర్ మండలంలో పస్ట్ ర్యాంక్ సాధించడంతో పెంటపాడు గ్రామానికి తాడి సూర్య చంద్రా రెడ్డి ఈ విద్యార్థినికి బస్సు పాస్ నిమిత్తం 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తదనంతరం దుబాయ్ నుంచి ఈ విద్యార్థినికి లాప్టాప్ పంపించడం జరిగింది. పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామానికి చెందిన తాడి నాగ ఉమామహేశ్వరి అత్తిలి మండలంలో ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ సెకండియర్ మండలంలో పస్ట్ ర్యాంక్ సాధించడంతో పెంటపాడు గ్రామానికి తాడి సూర్య చంద్రా రెడ్డి ఈ విద్యార్థినికి బస్సు పాస్ నిమిత్తం 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తదనంతరం దుబాయ్ నుంచి ఈ విద్యార్థినికి లాప్టాప్ పంపించడం జరిగింది. పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన దాతలకుఈ కార్యక్రమంలో కొవ్వూరి లక్ష్మీ,కొవ్వూరి రామిరెడ్డి, తాడి నాగిరెడ్డి, సత్తి నారాయణ రెడ్డి, తాడి ఉదయ భాస్కర త్రిమూర్తులు రెడ్డి, తాడి రామదుర్గ అక్షయ రెడ్డి,మల్లిడి రామలింగేశ్వర రెడ్డి, సత్తి వీర వెంకట రామ్మోహన్ రెడ్డి, కర్రి రవి కుమార్ రెడ్డి, బేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్రి హిమ బిందు, కర్రి లక్ష్మీ కుమారి, మల్లిడి రమాదేవి, మేడపాటి శ్రీనివాస్ రెడ్డి, వెలగల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "ఎఐటియుసి నేత సిద్ధన జగన్నాథం కన్నుమూత"



తాడేపల్లిగూడెం ఆగస్ట్ 18 (నేటి- శుభోదయ): ప్రాంతీయ రైస్, ఆయిల్, డాల్ అండ్ ఫ్లోర్ మిల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి , ఎఐటియుసి సీనియర్ నేత సిద్ధన జగన్నాథం (85) సోమవారం రాత్రి వృద్ధాప్య సమస్యలతో కన్నుమూశారు. 1950 వ దశకంలో సామర్లకోట నుండి బతుకుతెరువు కోసం తాడేపల్లిగూడెం వచ్చిన సిద్ధన జగన్నాథం స్థానిక కడకట్ల రైస్ మిల్లులో సుదీర్ఘకాలం జట్టు మేస్త్రీగా పనిచేశారు.ఎఐటియుసి కార్మికనేత అమరజీవి కామ్రేడ్ ఎం.వి. ఎన్.కపర్ది సారథ్యంలో తాడేపల్లిగూడెంలో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ స్థాపించిన నాటి నుండి జగన్నాథం యూనియన్ సహాయ కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా, అధ్యక్షునిగా కార్మికులకు విశేష సేవలు అందించారు. భారత కమ్యూనిస్టు పార్టీ లో సభ్యునిగా చేరారు. పట్టణ సమితి సభ్యునిగా ఉన్నారు. కామ్రేడ్ కపర్ది ఆధ్వర్యంలో విమానాశ్రయ భూముల్లో విమలా నగర్ ఏర్పడినపుడు అక్కడే గృహం నిర్మించుకున్న జగన్నాథం జీవితాంతం కార్మికోద్యమానికి, కమ్యూనిస్టు పార్టీకి అండగా ఉన్నారు. పార్టీ కార్మికోద్యమలలో అమరజీవులు కామ్రేడ్ ఇందుకూరి సుబ్బరాజు, కామ్రేడ్ దూసనపూడి విరాటరాజు, కామ్రేడ్ శ్రీపతి, కామ్రేడ్ సుందర అప్పారావు వంటి నేతలతో కలిసి పలు ఉద్యమాలలో పాలు పంచుకున్నారు. పని నుండి విరమించుకున్న తర్వాత ఎఐటియుసి ఏరియా సమితికి చాలా సంవత్సరాల పాటు వేతనం లేకుండా పూర్తి కాలపు కార్యకర్తగా సేవలు అందించారు. కార్మిక సమస్యలపై మిల్లు యజమానులతో, రైస్ మిలర్స్ అసోసియేషన్ పెద్దలతో, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేతలతో జరిగిన చర్చలలో సంప్రదింపులలో జగన్నాథం కీలక పాత్ర పోషించేవారు. కార్మిక వివాదాల పరిష్కారంలో ఓపికతో, సహనంతో జగన్నాథం చేసిన కృషి ఫలితాలు ఇస్తూ ఉండేది. గత కొన్నేళ్లుగా వృద్ధాప్యం కారణంగా ఇంటివద్దనే ఉంటున్నారు. ఆయన సతీమణి గత ఏడాది కన్నుమూశారు. ఆయనకు నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు, మనుమలు, మనుమరాళ్ళు ఉన్నారు. ఆయన కుమారులు కూడా ఎఐటియుసితో అనుబంధం కలిగి ఉండేవారు. జగన్నాథం మృతి సమాచారం తెలిసి ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ , ఎఐటియుసి ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తాడికొండ శ్రీనివాసరావు స్థానిక విమలా నగర్ లోని జగన్నాథం ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. జగన్నాథం మృతితో ఎఐటియుసి ఒక మంచి నాయకుని కోల్పోయిందని వారు విచారం వ్యక్తం చేసారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు..ఏపీ కేబినెట్ నిర్ణయాలు



అమరావతి, ఆగస్టు 18 నేటి శుభోదయ : ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం 55కి పైగా అజెండా అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. స్థానిక సంస్థల్లో రూరల్ ప్రాంతాల్లో బీసీలకు 34శాతం, అర్బన్లో 33.1 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, మేయర్ల ఎన్నికలకు ప్రత్యక్ష పద్ధతిలో వెళ్లాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. కర్నూలులో అగస్త్య గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.విశాఖలో అక్షత్ గ్రీన్టెక్ సోలార్ సెల్, మాడ్యూల్ ప్లాంట్, డేటా సెంటర్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. తిరుపతి, సూర్యలంక, కేశరపల్లి, కాకినాడలో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

# సింగ్‌నగర్‌లో రెండో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలి



అమరావతి, ఆగస్టు 18 నేటి శుభోదయ : రెండో రోజు మంగళవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని సింగ్‌నగర్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన రెండో ఫ్లైఓవర్ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జీరో అవర్‌లో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ 1995లో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు హయాంలో సింగ్‌నగర్ ప్రాంతానికి తొలి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరిగిందని తెలిపారు. అప్పటి నుంచి దాదాపు 30 సంవత్సరాలు గడిచినా ఈ ప్రాంతానికి రెండో ఫ్లైఓవర్ నిర్మాణం జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో సుమారు 1.50 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారని, ప్రతిరోజూ ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య, ఇతర అవసరాల కోసం నగరంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రజలకు ప్రస్తుత రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతం నియోజకవర్గానికి ప్రధాన బాటిల్‌నెక్‌గా మారిందని వివరించారు. రెండో ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు రూపొందించగా, రైల్వే శాఖ నుంచి సుమారు రూ.70 కోట్ల వ్యయం అవుతుందని సమాచారం వచ్చిందని బొండా ఉమ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం నిధులతో చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్ నిర్మాణంపై హామీ ఇచ్చిన విషయాన్ని ఈ నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని కోరారు. సింగ్‌నగర్ ప్రజల చిరకాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రెండో ఫ్లైఓవర్ నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వెంటనే చేపట్టాలని బొండా ఉమామహేశ్వరరావు జీరో అవర్‌లో ప్రభుత్వాన్ని కోరారు.

# మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయండి





అనంతపురం బ్యూరో ఆగస్టు 18 నేటి శుభోదయ అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ వద్ద శనివారం రాత్రి లారీ ఢీకొనడంతో క్యాటిల్ గేట్‌ను వెంటనే పునర్నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి ఆదేశించడం జరిగింది. అలాగే షెడ్ సమీపంలోని పైపులకు వేసిన కాంక్రీట్ పగిలిపోవడంతో,వాటి స్థానంలో స్టీల్ పైపులు ఏర్పాటు చేసి, పటిష్టంగా కాంక్రీట్ వేయాలని సంబంధిత సిబ్బంది మార్కెట్ సమీపంలోని గోడ కూలిపోయి, గేట్ పడిపోయింది. గేట్‌ను వెంటనే పునర్నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవిగేట్‌ను వెంటనే పునర్నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి ఆదేశించడం జరిగింది. అలాగే షెడ్ సమీపంలోని పైపులకు వేసిన కాంక్రీట్ పగిలిపోవడంతో, వాటి స్థానంలో స్టీల్ పైపులు ఏర్పాటు చేసి, పటిష్టంగా కాంక్రీట్ వేయాలని సంబంధిత సిబ్బందిక ఆదేశించడం జరిగింది. అలాగే షెడ్ సమీపంలోని పైపులకు ర్మించి అందుబాటులోకి తీసుకురావాలని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి ఆదేశించడం జరిగింది. అలాగే షెడ్ సమీపంలోని పైపులకు వేసిన కాంక్రీట్ పగిలిపోవడంతో, వాటి స్థానంలో స్టీల్ పైపులు ఏర్పాటు చేసి, పటిష్టంగా కాంక్రీట్ వేయాలని సంబంధిత సిబ్బందికి చైర్ పర్సన్ బల్లా పల్లవి ఆదేశించడం జరిగింది.

# మాతృభాష తెలుగును పరిరక్షించేందుకు విద్యావ్యవస్థలో మార్పులు అవసరం

**--గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డవెంకట్రావ్ -తెలుగు భాష అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.10 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు -గత 10వ తరగతి పరీక్షల్లో తెలుగులో 37 వేల మంది విద్యార్థులు ఫెయిల్ కావడం ఆందోళనకరం: యార్లగడ్డలి -తెలుగులోనూ ఎక్కువ మార్కులు సాధించేలా పరీక్షా విధానంలో మార్పులు చేయాలి --విద్యావేత్తలు, ఉపాధ్యాయులతో కమిటీ ఏర్పాటు చేసి తెలుగు బోధనలో మార్పులు తీసుకురావాలి --భవిష్యత్ తరాలకు మాతృభాషను అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది: యార్లగడ్డ**

అమరావతి, ఆగస్టు 18 నేటి శుభోదయ : మాతృభాష తెలుగును పరిరక్షించడం కోసం విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అసెంబ్లీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంలో ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను అభినందించారు. ముఖ్యమంత్రి తెలుగు భాష అభివృద్ధికి బడ్జెట్‌లో రూ. 10 కోట్లు కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నారని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ చేయటం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర వంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ఆధారిత విద్య, స్మార్ట్ తరగతి గదులు, డిజిటల్ బోధన వంటి ఆధునిక విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలు 85.25 శాతానికి చేరుకోవడం, ప్రైవేటు పాఠశాలల నుంచి లక్ష మందికిపైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం ఈ మార్పుకు నిదర్శనమన్నారు. అయితే రాష్ట్రంలో తెలుగు భాష పరిస్థితిపై యార్లగడ్డ ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు తెలుగు మాట్లాడగలుగుతున్నా చదవడం, రాయడం రాని పరిస్థితి ఉండటం బాధాకరమన్నారు. ఇంటర్మీడియట్‌లో ద్వితీయ భాషగా



తెలుగును ఎంచుకునే అవకాశం తగ్గిపోవడం కూడా ఇందుకు ఒక కారణమని చెప్పారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు ర్యాంకులు, మార్కుల కోసం విద్యార్థులను ఇతర భాషల వైపు మళ్లిస్తున్నాయని పేర్కొన్నారు. మాతృభాషలో విద్యార్థుల ప్రావీణ్యం తగ్గిపోతున్న విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని కోరారు. పదో తరగతి పరీక్షల్లో తెలుగులో 37,679 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారని, అదే సమయంలో హిందీలో 1436 మంది, కోసం విద్యార్థులను ఇతర భాషల వైపుఆంగ్లంలో సుమారు 8,771 మంది మాత్రమే ఫెయిల్ అయ్యారని తెలిపారు. మాతృభాషలోనే ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు వెనుకబడటం ఆందోళన కలిగించే అంశమన్నారు. తెలుగు భాషను కేవలం ఒక పాఠ్యాంశంగా కాకుండా విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా బోధనా విధానంలో మార్పులు తీసుకురావాలని సూచించారు. గణితం, సైన్స్ మాదిరిగానే తెలుగులోనూ విద్యార్థులు 99 మార్కులు సాధించేలా ప్రశ్నపత్రాల రూపకల్పన, పరీక్షా విధానంలో మార్పులు చేయాలని కోరారు. వ్యాకరణం,కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు క్లిష్టమైన పద్యాలకే పరిమితం కాకుండా గిడుగు రామమూర్తి పంతులు సూచించిన వ్యవహారిక భాషకు ప్రాధాన్యం ఇచ్చేలా పాఠ్యాంశాలను మార్చాలని యార్లగడ్డ సూచించారు. కోసం విద్యార్థులను ఇతర భాషల వైపు విద్యావేత్తలు, తెలుగు ఉపాధ్యాయులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి తెలుగు బోధనలో అవసరమైన మార్పులపై అధ్యయనం చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్ తరాలకు మాతృభాషను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, విద్యతోపాటు తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇవ్వాలని అసెంబ్లీ వేదికగా యార్లగడ్డ వెంకట్రావు కోరారు.

# ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు నియామకం పట్ల మంత్రి కందుల దుర్గేష్ హర్షం



అమరావతి, ఆగస్టు 18 నేటి శుభోదయ : ఆంధ్రప్రదేశ్‌లో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం, పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ 'ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ (ఏపీ గ్రీన్)' ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా కేబినెట్ హోదా కల్పిస్తూ ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు) నియామకం పట్ల మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ నాగబాబు నేతృత్వంలో "పచ్చని ఆంధ్రప్రదేశ్ -- ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్" ఆశయ సాధన దిశగా రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఏపీ గ్రీన్ లక్ష్యాలు, కార్యక్రమాల అమలులో వివిధ ప్రభుత్వ శాఖలు, జిల్లా స్థాయి సంస్థలగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా కేబినెట్ హోదా కల్పిస్తూ ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు) నియామకం పట్ల మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ నాగబాబు నేతృత్వంలో "పచ్చని ఆంధ్రప్రదేశ్ -- ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్" ఆశయ మధ్య సమన్వయం సాధించడంతో వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వంటి కీలక బాధ్యతలను ఎమ్మెల్సీ నాగబాబు సమర్థవంతంగా నిర్వహిస్తారని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్" ఆశయరాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ పరిరక్షణ మరియు పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే ఏపీ గ్రీన్ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిన నేపథ్యంలో 2047 నాటికి ఈ లక్ష్యాన్ని సమర్థవంతంగా సాధించే దిశగా నూతన చైర్‌పర్సన్ నాయకత్వంలో కార్యాచరణ కొనసాగాలని అభిప్రాయపడుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# డ్రైవర్లు, కండక్టర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణపై... గుడివాడ ఆర్టీసీ డిపోలో అవగాహన కార్యక్రమం

**-ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకం -గుడివాడ టూ టౌన్ సీఐ హనీష్**



గుడివాడ, ఆగస్టు 18 నేటి శుభోదయ : ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని గుడివాడ టూ టౌన్ సీఐ హనీష్ అన్నారు. గుడివాడ ఆర్టీసీ డిపో గ్యారేజీలో డ్రైవర్లు, కండక్టర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు సురక్షితమైన, ప్రమాద రహిత ప్రయాణాన్ని అందించేందుకు డ్రైవర్లు, కండక్టర్లు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో జరిగే అనర్థాలపై డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ సమయంలో వేగ నియంత్రణ పాటించాలని, మొబైల్ ఫోన్ వినియోగించకూడదని, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీఐ హనీష్ సూచించారు. ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడంలో కండక్టర్ల పాత్ర కూడా కీలకమని చెప్పారు. బస్సులో ప్రయాణికుల భద్రత, రహదారిపై పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ డ్రైవర్‌తో సమన్వయంతో పనిచేయాలని˘. డ్రైవర్, కండక్టర్ సమన్వయంతో విధులు నిర్వహిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సీఐ హనీష్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాద రహిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, ఆర్టీసీ అధికారులు, డ్రైవర్లు మరియు కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు

# "పిల్లలకు పౌష్టికాహారం అందించాలి తాహిసిల్దార్ ఎం సునీల్ కుమార్



తాడేపల్లిగూడెం రూరల్ ఆగస్ట్ 18 (నేటి -శుభోదయ) విద్యార్థులకు అందించే ఆహారం సంపూర్ణ ఆరోగ్యం అందించేలా ఉండాలని తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించే వసతులను మంగళవారం ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో అందించే ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఆహారం పట్ల ఏమైనా సందేహాలు ఉంటే చెప్పాలని విద్యార్థులతో స్వయంగా మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. మంచినీరు ఆహారంతోపాటు మిగిలిన సౌకర్యాలు సక్రమంగా అందించాలని వివరించారు. అందించే ఆహారం సంపూర్ణ ఆరోగ్యం అందించేలా ఉండాలని తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించే వసతులను మంగళవారం ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో అందించే ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఆహారం పట్ల ఏమైనా సందేహాలు ఉంటే చెప్పాలని విద్యార్థులతో స్వయంగా మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.అందించే ఆహారం సంపూర్ణ ఆరోగ్యం అందించేలా ఉండాలని తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించే వసతులను మంగళవారం ఆయన స్వయంగా పరిశీలించారు. ఆహారం పట్ల ఏమైనా సందేహాలు ఉంటే చెప్పాలని విద్యార్థులతో స్వయంగా మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. మంచినీరు ఆహారంతోపాటు మిగిలిన సౌకర్యాలు సక్రమంగా అందించాలని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. మంచినీరు ఆహారంతోపాటు మిగిలిన సౌకర్యాలు అందించేలా ఉండాలని తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించే వసతులను మంగళవారం ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో అందించే ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఆహారం పట్ల ఏమైనా సందేహాలు ఉంటే చెప్పాలని విద్యార్థులతో స్వయంగా మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. మంచినీరు ఆహారంతోపాటు మిగిలిన సౌకర్యాలు సక్రమంగా అందించాలని వివరించారు. వివరించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మానుకొండ దుర్గారావు, పాఠశాల సిబ్బంది రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏటీసీ విద్యార్థుల ఆవిష్కరణలు అభినందనీయం

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18,(నేటి శుభోదయ):మణుగూరు ప్రభుత్వ ఐటీఐ--అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు అభినందనీయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మణుగూరులో నిర్వహించిన విద్యార్థుల ఆవిష్కరణల అభినందన సభలో మంత్రి పాల్గొని విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను పరిశీలించారు. పార్థసారథి, స్ఫూర్తి రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలను మరింత అభివృద్ధి చేసి కమర్షియల్ వెహికల్స్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సాంకేతిక, ఆర్థిక సహకారం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని 119 ఏటీసీల విద్యార్థుల మధ్య ఇన్నోవేషన్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. టాటా సంస్థ ద్వారా మణుగూరు ఏటీసీలో శిక్షణ పొందుతున్న సుమారు 100 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జర్మనీ, జపాన్‌లో ఉద్యోగాల కోసం టామ్‌కామ్ ద్వారా విదేశీ భాషల్లో శిక్షణ అందిస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం రూ.90 కోట్లు కేటాయించిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో యువత, యువ రైతుల కోసం ఆధునిక వ్యవసాయ కోర్సులు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మణుగూరులో ఐటీసీ సీఎస్ఆర్ నిధులతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు ఏటీసీ ద్వారా ఆధునిక సాంకేతిక విద్య అందడం ఎంతో ప్రయోజనకరమన్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తే విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మణుగూరు ఏటీసీలో 244 మంది, ఐటీఐలో 168 మంది కలిపి మొత్తం 412 మంది శిక్షణ పొందుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఏటీసీ శిక్షణ పూర్తి చేసిన 50 మంది విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేశారు. ఏజెన్సీ విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ హాస్టల్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగారోబోటిక్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సీఎన్‌సీ వంటి ఆధునిక కోర్సులకు డిమాండ్ ఉందన్నారు. ఐటీఐ, ఏటీసీ విద్యార్థుల కోసం ప్రత్యేక జాబ్‌మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మృనాల శ్రేష్ట, అధికారులు, ఏటీసీ ప్రిన్సిపాల్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ మండలం కోటి గ్రామంలో విజయవంతంగా ఇంటింటికి టీడీపీ కార్యక్రమం...!!



కోరుకొండ, ఆగస్టు 18, (నేటి శుభోదయ); తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గంల ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో కోరుకొండ మండలం క్లస్టర్ 4 పరిధిలోని కోటి గ్రామంలో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింట ప్రచారం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు వెంకటరమణ చౌదరి, రాజానగరం మార్కెట్ యార్డ్ 4 పరిధిలోని కోటి గ్రామంలో రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ఇంటింటచైర్మన్ శ్రీమతి తనకాల వెంకటరమణమ్మ నాగేశ్వరరావులు, నాయకులు అభినందనలు తెలియజేసినారు

# నోటీసులు అందుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలి

**- కేటాయించిన తేదీన సరైన రికార్డులతో హాజరు కాకపోతే, సంబంధిత వ్యక్తులు ఓటు హక్కును కోల్పోతారు.. - నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తగిన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలి- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..**



అనంతపురం బ్యూరో ఆగస్టు 18 : నేటి శుభోదయ: ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు. కేటాయించిన తేదీన సరైన రికార్డులతో హాజరు కాకపోతే, సంబంధిత వ్యక్తులు ఓటు హక్కును కోల్పోతారన్నారు. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తగిన ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలన్నారు.ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా 31.07.2026న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం చేయగా, 31.07.2026 నుండి 30.08.2026 వరకు క్లెయిమ్ అభ్యంతరాలను దాఖలు చేయడానికి కాలపరిమితి ఉండగా, 31.07.2026 నుండి 28.09.2026 వరకు నోటీసు దశ/క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల పరిష్కారం చేయడం, 03.10.2026న చివరి ప్రచురణ ఉంటుందని తెలిపారు. ఇందులో ఈఆర్ఓ ఏఈఆర్ఓ కార్యాలయం నుండి నోటీసులు అందుకున్న ఓటర్లందరూ తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని, నోటీసు పొందిన ఓటర్లు నిర్ణీత తేదీన తగిన సరైన ఆధారాలు తీసుకొని కార్యాలయానికి వెళ్లి సమర్పించాల్సి ఉంటుందని, లేకపోతే ఓటు హక్కు ఉండదన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క ఓటర్లు గమనించాలన్నారు.నోటీసులు అందుకున్న ఓటర్లు తీసుకురావాల్సిన ఏదేని పత్రాల జాబితా.. - 1. కేంద్ర ప్రభుత్వం / రాష్ట్ర ప్రభుత్వం / ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే రెగ్యులర్ ఉ ద్యోగి / పింఛనుదారునికి జారీ చేయబడిన ఏదైనా గుర్తింపు కార్డు / పింఛను చెల్లింపు ఉత్తర్వు.- 2. 01.07.1987కు ముందు ప్రభుత్వం / స్థానిక అధికార యంత్రాంగం / బ్యాంకులు /పోస్టాఫీసు / ఎల్ఐసి/ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా భారతదేశంలో జారీ చేయబడిన ఏదైనా గుర్తింపు కార్డు / ధృవీకరణ పత్రం / డాక్యుమెంట్.- 3. సమర్థ అధికార యంత్రాంగం ద్వారా జారీ చేయబడిన జనన ధృవీకరణ పత్రం- 4. పాస్పోర్ట్.- 5. గుర్తింపు పొందిన బోర్డులు / విశ్వవిద్యాలయాల ద్వారా జారీ చేయబడిన మెట్రిక్యులేషన్/ విద్యా ధృవీకరణ పత్రం- 6. రాష్ట్ర సమర్థ అధికార యంత్రాంగం ద్వారా జారీ చేయబడిన శాశ్వత నివాస ధృవీకరణ పత్రం..- 7. అటవీ హక్కుల ధృవీకరణ పత్రం.- 8. సమర్థ అధికార యంత్రాంగం ద్వారా జారీ చేయబడిన ఓబిసి / ఎస్.సి/ ఎస్ టి లేదా ఏదైనా కుల ధృవీకరణ పత్రం,- 9. జాతీయ పౌర పట్టిక (ఎక్కడైతే ఉందో అక్కడ). 10. ఏదైనా చట్టబద్ధమైన / పరిపాలనా నిబంధనల క్రింద ప్రభుత్వ అధికారులచే నిర్వహించబడే కుటుంబ రిజిస్టర్..- 11. ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన ఏదైనా భూమి / ఇంటి కేటాయింపు ధృవీకరణ పత్రం.12. ఆధార్ కోసం, 09.09.2025 తేదీ గల లేఖ నెం. 23/2025-జు=వా/ఎశీశ్రీ.×× ద్వారా జారీ చేయబడిన కమిషన్ ఆదేశాలు (అనుబంధం. ××) వర్తిస్తాయి. ఈ రకమైన పత్రాలను నోటీసులు అందుకున్న ఓటర్లు తీసుకురావచ్చు..

# గొల్ల బజార్ రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలుపుతున్న ప్రజలు



చింతూరు, నేటి శుభోదయ : గత పది సంవత్సరాల నుండి రోడ్డు సౌకర్యం లేక ఎస్టీ గొల్ల బజారు కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అనేకసార్లు ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి రోడ్డు సమస్యను తీసుకువెళ్లేనా కానీ నామమాత్రంగా తూతూ మంత్రంగా గుంటలు పూడ్చుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాఈ. పాలకులు మారుతున్నారు అధికారులు రిటైర్మెంట్ కూడా అవుతున్నారు కానీ రోడ్డు సమస్య మాత్రం అలాగే ఉండిపోయింది. నిత్యం విద్యార్థులు వృద్ధులు మహిళలు బీసీ కాలనీ నుండి గొల్ల బజారు మీదుగా ఇదే రోడ్డుపై నడవాల్సి ఉండగా కాలు పెడితే జారీ పడిపోయే విధంగా రోడ్డు బురద మయంగా మారి ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారింది. దీనికి నిరసనగా మంగళవారం బిసి గొల్ల సి నిరసన వ్యక్తం చేశారు. ఇ ప్పటికైనా అధికారులు పాలకులు రోడ్డు సమస్యపై దృష్టి సారించి త్వరితగతిన సిసిసి నిరసన వ్యక్తం చేశారు. ఇ ప్పటికైనా అధికారులు పాలకులు రోడ్డు సమస్యపై దృష్టి సారించి త్వరితగతిన సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రానున్న స్థానిక ఎన్నికలను ఊకుమ్మడిగా బహిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రాజానగరంలో ఘనంగా ప్రారంభమైన 'కంబాల' బంగారు వరలక్ష్మి కానుక సీజన్-4..!!

**- లక్కీడ్రాలో గెలిపొందిన 210 మంది మహిళలకు బంగారు రూపులు, పంపిణీ చేసిన 'కంబాల' దంపతులు..!**
**- 3 వేలు మందికి పట్టు చీరలు పంపిణీ...!**





